క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

భానుపురి (సూర్యాపేట) : పట్టణంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపులో భాగంగా నేడు (శనివారం) విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణం పరిధిలోని జనగామ ఎక్స్‌రోడ్డు, పిల్లలమర్రి రోడ్డు, భాషానాయక్‌తండా, వెంకటేశ్వర టౌన్‌షిప్, బ్యాంక్ కాలనీ, వజ్ర టౌన్‌షిప్ ప్రాంతాల్లో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, ఈ విషయాన్ని ప్రజలంతా గమనించి సహకరించాలని కోరారు.

కార్మికులు ఐక్యంగా ఉండాలి



యూనియన్ రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేస్తున్న గాజుల శ్రీనివాస్

తిరుమలగిరి (తుంగతుర్తి) : కార్మికులు తమ హక్కుల సాధనకు ఐక్యంగా ఉండాలని బహుజన కార్మిక సంఘాల సమైఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాజుల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బహుజన కార్మిక సంఘాల సమైఖ్య అనుబంధ ట్రాలీ ఆటో వర్కర్స్ యూనియన్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు, రికార్డులను ఆయన అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, యాకూబ్, ఇస్మాయిల్, వ్యవసాయ మార్కెట్ హమాలీ యూనియన్ అధ్యక్షులు రామచంద్రు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నాటిన ప్రతిమొక్కనూ సంరక్షించాలి

సూర్యాపేట రూరల్ : హరితహారంలో నాటిన ప్రతిమొక్కనూ సంరక్షించి, వాటిని కాపాడుకునే బాధ్యత ప్రతిఒక్కరూ తీసుకోవాలని ఎంపీడీఓ శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని లక్ష్మీతండా, దాస్‌తండాలో సంపద వనాల పెన్సింగ్ పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. గ్రామాల్లో, తండాల్లో పచ్చని పరిశుభ్రమైన వాతావరణం ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సంపద వనాలను ఏర్పాటు చేస్తుందని, సంపద వనాల్లో నాటిన ప్రతి మొక్కనూ కాపాడుకోవాలన్నారు. అనంతరం సంపద వనంలా చుట్టూ పెన్సింగ్ పనులను పరిశీలించారు. ఆయన వెంట ఏపీఓ వెంకన్న, అధికారులు రమేష్, బాలాజీ, ఫీల్డ్ అసిస్టెంట్ భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భోజన ప్లేట్ల పంపిణీ



దాతలు పంపిణీ చేసిన ప్లేట్లతో విద్యార్థులు

అర్వపల్లి : మండల పరిధిలోని రామన్నగూడెంలో ఆర్టీసీ డ్రైవర్ వంగూరి వెంకన్న మొదటి వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు వంగూరి నరేష్‌బాబు శుక్రవారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో 90మంది విద్యార్థులకు భోజన ప్లేట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం చిప్పలపెల్లి ధర్మయ్య, ఉపాధ్యాయినిలు నీరజ, విజయలక్ష్మి, శైలజ, గ్రామస్తులు దోరేపల్లి వీరయ్య, వజ్జె వినయ్, జడ గణేష్, వజ్జె సాయికుమార్ పాల్గొన్నారు.

జ్యోతులనగర్‌లో పశువైద్య శిబిరం

అర్వపల్లి : మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామపంచాయతీ ఆవాసం జ్యోతులనగర్, తిమ్మాపురం స్టేజీ తదితర గ్రామాల్లో శుక్రవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 150పశువులకు వైద్య సిబ్బంది గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ బి.అర్జున్, వీఎల్ఓ కెఎస్ఎస్.పద్మ, వ్యాక్సినేటర్ యాకయ్య, మధు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న జై భీమ్ సభ్యులు

తిరుమలగిరి (తుంగతుర్తి) : నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ తరపున మూడోసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపికైన గాదరి కిశోర్‌కుమార్‌ను మండలంలోని నందాపురం గ్రామానికి చెందిన జై భీమ్ యూత్ సభ్యులు శుక్రవారం హైదరాబాద్‌లో కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కొమ్ము ప్రవీణ్, దామర వెంకన్న, బోడ ఉపేందర్, సందీప్, ప్రశాంత్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నాగారం : మండలంలోని నాగారంబంగ్లా గ్రామానికి చెందిన గుంటకండ్ల జనార్దన్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో శుక్రవారం ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణిశ్రీకాంత్‌రాజ్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సభ్యులు పాల్గొన్నారు.

జీపీలకు పక్కా భవనాలు కరువు

- అద్దె భవనాల్లోనే నూతన గ్రామపంచాయతీల పాలన
- శిథిలావస్థకు చేరిన పలు పంచాయతీల భవనాలు
- ఇబ్బందులు పడుతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



అద్దె భవనంలో కొనసాగుతున్న శాంతినగర్ గ్రామపంచాయతీ కార్యాలయం



శిథిలావస్థకు చేరిన పసునూర్ గ్రామపంచాయతీ కార్యాలయం

నాగారం : గ్రామ పాలనలో కీలకపాత్ర పోషించే గ్రామపంచాయతీలకు పక్కా భవనాలు లేక అధికారులు, పాలకులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలు చోట్ల శిథిల భవనాల్లో, మరికొన్ని చోట్ల అద్దె భవనాల్లో ఇరుకు గదుల్లో పాలన సాగిస్తూ ఇబ్బందులు పడుతున్నారు పాలక వర్గాలు. నాగారం మండలంలో మొత్తం 14గ్రామ పంచాయతీలు ఉండగా వాటిలో నాగారం, వర్ధమానుకోట, పసునూర్, పస్తాల, ఈటూరు, డి.కొత్తపల్లి, ఫణిగిరి, మామిడిపల్లి, మాచిరెడ్డిపల్లి పాత గ్రామపంచాయతీలుగా ఉన్నాయి. మరో ఐదు నాగారంబంగ్లా, పేరబోయినగూడెం, నర్సింహుల గూడెం, శాంతినగర్, లక్ష్మాపురం గ్రామ పంచాయతీలు మండలంలో కొత్తగా ఏర్పాటయ్యాయి. పాత వాటిలో పసునూర్ గ్రామపంచాయతీ భవనం శిథిలావస్థకు చేరింది. అలాగే కొత్తగా ఏర్పాటైన 5జీపీలలో ఒక నాగారంబంగ్లా జీపీకి మాత్రమే నూతన భవనం మంజూరైంది. ఇది ప్రస్తుతం నిర్మాణం పూరైనా భవనం ప్రారంభం కాలేదు. ఇటీవల లక్ష్మాపురం, పేరబోయినగూడెం గ్రామాలకు జీపీ భవనాలు మంజూరైన ఇప్పటికీ పనులు ప్రారంభం కాలేదు. కాగా మిగిలిని జీపీలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. ప్రస్తుతం అద్దె భవనాల్లో కొనసాగుతున్న నూతన ఐదు జీపీల్లో మౌలిక వసతులు లేక సమస్యల నడుమ పాలన సాగిస్తూ కాలం వెళ్లదీసే పరిస్థితులు నెలకొన్నాయి.

అరకొర వసతులతో ఇబ్బందులు..

మండలంలోని పలు జీపీలకు సొంత భవనాలు ఉన్నా అవి కూడా ఇరుకు గదులు ఉండటం, శిథిలావస్థకు చేరడంతో పాటు ప్రస్తుతం వర్షాలు కురుస్తుండటంతో కురుస్తుండడంతో విలువైన రికార్డులను భద్రపర్చడం వంటి వాటికి పలు ఇబ్బందులు పడుతున్నారు సిబ్బంది. అదే విధంగా గ్రామాల్లో నిర్వహించే సమావేశాలను సైతం సరైన గదులు లేక రోడ్లపైనే నిర్వహించాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. సర్పంచ్‌లు, కార్యదర్శులు, పలు పనుల నిమిత్తం వచ్చే ప్రజలు జీపీ కార్యాలయాల్లో మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నూతన జీపీలతో పాటు శిథిలావస్థల్లో, ఇరుకు గదుల మధ్య నడుస్తున్న జీపీలకు నూతన భవనాలు మంజూరు చేసి పల్లె పాలనకు సహకరించాలని ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, ప్రజలు కోరుతున్నారు.

అద్దె భవనంతో ఇబ్బందులు పడుతున్నాం



నూతనంగా ఏర్పాటైన జీపీలకు పక్కా భవనాలు లేక అద్దె భవనాల్లో ఇరుకు గదుల్లో పాలన సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నాము. ప్రస్తుతం మా గ్రామపంచాయతీ భవనం అద్దె భవనంలో కొనసాగుతుంది. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి నూతన జీపీలకు పక్కా భవనాలు మంజూరు చేయాలి.

\- ఎస్‌కె.నాగుల్‌మీరా, సర్పంచ్, శాంతినగర్

శ్రీకృష్ణతత్వాన్ని ప్రతిఒక్కరూ పాటించాలి

- మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి



వేణుగోపాలస్వామి దేవాలయం వద్ద రథాన్ని ప్రారంభిస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి



ఉట్టికొట్టే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు బడుగుల

భానుపురి (సూర్యాపేట) : జీవితంలో ఎన్ని ఒడిదొడుకులు ఎదురైనా ధర్మం వైపే నిలబడాలన్న శ్రీకృష్ణతత్వాన్ని ప్రతిఒక్కరూ పాటించాలని, తద్వారా మెరుగైన సమాజ నిర్మాణానికి పాటుపడాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సూచించారు. శుక్రవారం రాత్రి సూర్యాపేటలోని శ్రీవేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో ఆయన ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్‌తో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉట్టికొట్టే కార్యక్రమంలో ఉట్టి తాడు లాగుతూ బూరెల స్తంభం ఎక్కుతున్న యువకులను ఉత్సాహపరిచారు. అనంతరం ఆయన మాట్లాడారు. కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా ఉట్టికొట్టే కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా యువకులకు మేధోశక్తి, దైవభక్తి పెరుగుతుందన్నారు. మన సంస్కృతి సంప్రదాయాలకు శ్రీకృష్ణతత్వం ప్రతీక అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రామ్మూర్తియాదవ్, పెద్దగట్టు ఆలయ చైర్మన్ కోడి సైదులుయాదవ్, పోలెబోయిన నర్సయ్యయాదవ్, గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ అన్నపూర్ణ, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

'డబుల్' ఇళ్లను పంపిణీ చేయాలి

మద్దిరాల : మండల కేంద్రంలో నిర్మించిన 75 డబుల్ బెడ్‌రూం ఇళ్లను అర్హులైన లబ్ధిదారులకు వెంటనే పంపిణీ చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లు పూర్తై శిథిలావస్థకు చేరుతున్నా ఇప్పటి వరకు వాటిని పంపిణీ చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఇళ్లను వెంటనే పంపిణీ చేయకపోతే పార్టీ ఆధ్వర్యంలో పంపిణీ చేస్తామన్నారు. సమావేశంలో పచ్చిపాల వెంకన్న, అమృతమల్లు, తాళ్లపెల్లి సురేష్, కుమార్, అశోక్ పాల్గొన్నారు.

మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

- అదనపు కలెక్టర్ ప్రియాంక



సంపద వనం ఏర్పాటు స్థలాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ ప్రియాంక, పీడీ కిరణ్‌కుమార్

మద్దిరాల : మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ సీహెచ్.ప్రియాంక, డీఆర్డీఓ పీడీ కిరణ్‌కుమార్ హెచ్చరించారు. శుక్రవారం మండల పరిధిలోని పోలుమల్లలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేయనున్న సంపద వనానికి (నర్సరీని)కేటాయించి స్థలాన్ని ఆమె పరిశీలించి మాట్లాడారు. హరితహారంలో నాటిన మొక్కలు వందశాతం బతికేలా చర్యలు తీసుకోవాలన్నారు. నర్సరీల్లో చనిపోయిన మొక్కల స్థానంలో నూతనంగా మొక్కలను నాటాలన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసి మొక్కలను కాపాడాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శిలివేరు భవానీలింగరాజు, పంచాయతీ కార్యదర్శి మహేష్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయాల్లో లక్ష కుంకుమార్చన పూజలు



సంతోషిమాత ఆలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు

భానుపురి (సూర్యాపేట) : పట్టణంలోని సంతోషిమాత దేవాలయంలో శ్రావణమాసం చివరి శుక్రవారాన్ని పురస్కరించుకొని శుక్రవారం శ్రీసంతోషిమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకుడు ఇరువంటి శివరామకృష్ణ శర్మ తెల్లవారుజామునే అభిషేకం చేశారు. అమ్మవారిని పట్టువస్త్రాలతో అలంకరించి కుంకుమార్చన, శ్రీచక్రమునకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ అధ్యక్ష, కార్యదర్శులు నూకా వెంకటేశం, బ్రహ్మాండ్లపల్లి మురళీధర్, కోశాధికారి పాలవరపు రామమూర్తి, అన్నదాన నిర్వాహకులు కొత్త మల్లికార్జున్, బ్రాహ్మాండ్లపల్లి దేవి దత్తు, సోమ శ్రీశైలం, యామ వెంకటేశ్వర్లు, సోమయ్య, భక్తులు పాల్గొన్నారు.

వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో..


శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో నిజ శ్రావణ చివరి శుక్రవారం సందర్భంగా గోమాత పూజ, నగరేశ్వర స్వామికి అభిషేకం, వాసవీ మాతకు గాజులతో అలంకరణ చేపట్టారు. అనంతరం సామూహిక వరలక్ష్మీ వ్రతాలు చేశారు. కార్యక్రమంలో ఆలయ పూజారి అన్నావజ్జుల కృష్ణమూర్తిశర్మ, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షుడు సోమ నర్సయ్య, ఆలయ ఉపాధ్యక్షుడు శింగిరికొండ రవీందర్, గుండా శ్రీధర్, ప్రధాన కార్యదర్శి ఈగ వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి తల్లాడ సోమయ్య, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



వేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు

భానుపురి (సూర్యాపేట): సూర్యాపేట పట్టణంలోని శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రావణ మాసం చివరి శుక్రవారాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రధాన అర్చకుడు నల్లాన్ చక్రవర్తుల వేణు గోపాలాచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, లక్ష్మీ అమ్మవారికి వైభవంగా లక్ష కుంకుమార్చన నిర్వహించారు. తెల్లవారుజామునే అమ్మవారికి పంచామృతాలతో తిరుమల సభను అభిషేకం నిర్వహించి పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి వై.శ్రీనివాసరెడ్డి, వికాస తరంగిణి సభ్యులు బజ్జూరి కృష్ణయ్య, గజ్జల రవీందర్, విజయ్‌కుమార్, తడకమళ్ల అరుణమ్మ, జ్ఞాన కుమారి, జ్యోతి, సుభాషిని, ఉల్లెందుల అరుణలక్ష్మి, అనసూయమ్మ, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలని బోనాలతో ఆందోళన



కలెక్టరేట్ ఎదుట బోనాలతో ఆందోళన చేస్తున్న సమగ్రశిక్ష ఉద్యోగులు

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ స్థానిక కలెక్టరేట్ ఎదుట రిలే నిరహార దీక్ష చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు శుక్రవారం బోనాలతో ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ.. ఉద్యోగులకు కనీస వేతన స్కేలును అమలు చేయాలని, ప్రతి ఉద్యోగికి జీవిత బీమా రూ.10లక్షలు, ఆరోగ్య బీమా రూ.5లక్షల సౌకర్యం కల్పించాలని, విద్యాశాఖ నియామకాల్లో వెయిటేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఆర్.వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కే.వెంకటరమణ, ఉపాధ్యక్షుడు బి.రాంబాబు, కోశాధికారి లక్ష్మీనారాయణ, మహిళా ఉద్యోగులు సరస్వతీ, సునీత, ఉమా తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి



కలెక్టరేట్ ఎదుట దీక్ష చేస్తున్న నాయకులు

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించి బీజేపీ తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ఎంఎస్ఎఫ్ అనుబంధ సంఘాల జిల్లా ఇన్‌చార్జ్ తూరుగంటి అంజయ్యమాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన రిలే నిరాహార దీక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పిన బీజేపీ నేటికీ 9సంవత్సరాలు గడిచినా ఇచ్చిన మాట నిలపెట్టుకోలేదన్నారు. తక్షణమే ఈనెల 18 నుంచి 22వరకు జరిగే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో హామీని నిలబెట్టుకొని, ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కో ఇన్‌చార్జ్ ములకలపల్లి రవిమాదిగ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ సీనియర్ నాయకులు చింతలపాటి చిన్న శ్రీరాములుమాదిగ, ఎర్ర వీరస్వామి మాదిగ, బోడ వీరస్వామి మాదిగ, పుట్టల మల్లేష్ మాదిగ, ఏపూరి రాజు మాదిగ, కొండపల్లి ఆంజనేయులు, బచ్చలకూరి ప్రసాద్, పాల్వాయి బాలయ్య పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి



సూర్యాపేట రూరల్ : ముగ్గులను పరిశీలిస్తున్న తహసీల్దార్ శ్యాంసుందర్‌రెడ్డి



అర్వపల్లి : ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ముగ్గులు వేస్తున్న వీఓఏలు



మద్దిరాల : మహిళలకు బహుమతులు అందజేస్తున్న తహసీల్దార్ అమీన్‌సింగ్

సూర్యాపేట రూరల్ : 18సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఈనెల 19వరకు ఓటరు నమోదుకు దరఖాస్తులు చేసుకోవాలని తహసీల్దార్ శ్యాంసుందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల సమైఖ్య, సమభావన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలను పరిశీలించి మాట్లాడారు. తమ భవిష్యత్‌ను తాము తీర్చదిద్దుకునేందుకు రాజ్యాంగం కల్పించిన హక్కు ఓటును ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఓటు విలువ గురించి అందరికి తెలియజేయాలని మహిళ సంఘాల సభ్యులకు సూచించారు. అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఏపీఎం వెంకన్న, సీసీ కామళ్ల విజయ్‌భాను, కందుకూరి జ్యోతి, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఓటరు నమోదును సద్వినియోగం చేసుకోవాలి

అర్వపల్లి : ఓటరు నమోదును యువత సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, నాయబ్ తహసీల్దార్ కంట్లమయ్య, సెర్ప్ ఏపీఎం మల్లేష్ కోరారు. శుక్రవారం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఓటరు నమోదుపై అవగాహనలో భాగంగా సెర్ప్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలకు నగదు బహుమతులు, ప్రశంసపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సీసీలు నగేష్, పద్మ, వీఓఏలు పాల్గొన్నారు.

మద్దిరాల : 18సంత్సరాలు నిండిన యువత ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ అమీన్‌సింగ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో గ్రామ మహిళలకు ఓటు హక్కుపై అవగహన కల్పించి ముగ్గుల పోటీలను నిర్వహించారు. అనంతరం గెలుపొందిన మహిళలకు బహుమతులను అందజేశారు. అనంతరం మండల కేంద్రంలో ఆయా గ్రామాల బీఎల్ఓలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల బీఎల్ఓలు, వీబీకేలు, మహిళలు పాల్గొన్నారు.

నాగారం : ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని తహసీల్దార్ వి.బ్రహ్మయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నాగారం బంగ్లాలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఓటరు నమోదుపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 18సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు. అనంతరం సమభావన సంఘాల సభ్యులకు ముగ్గులు పోటీలు నిర్వహించి గెలుపొందిన మహిళలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గాలి శోభారాణి, ఆర్ఐ లక్ష్మీనర్సింహారావు, ఏపీఎం శోభారాణి, సీసీ రామయ్య, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : 18ఏళ్లు నిండిన ప్రతిఒక్కరికి ఓటు హక్కు కల్పించే విధంగా బీఎల్ఓలు కృషి చేయాలని తహసీల్దార్ యాదగిరిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఓటర్ నమోదుపై అవగాహన కార్యక్రమంలో భాగంగా మహిళలకు నిర్వహించిన ముగ్గులను పరిశీలించి మాట్లాడారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ భీంసింగ్, ఏపీఎం నర్సింహ, కృష్ణ, రామచంద్రారెడ్డి, సీసీలు, బీఎల్ఓలు, మహిళలు పాల్గొన్నారు.

సమాజాభివృద్ధికి మార్గ నిర్దేశకులు ఉపాధ్యాయులు



నూతనకల్ : ఉపాధ్యాయులను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు



తుంగతుర్తి : ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న రాజిరెడ్డి ట్రస్ట్ చైర్మన్ రుూన్సీరెడ్డి

నూతనకల్ : సమాజాభివృద్ధికి మార్గ నిర్దేశకులు ఉపాధ్యాయులేనని లయన్స్‌క్లబ్ రీజనల్ చైర్మన్ గండూరి కృపాకర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతిఒక్కరినీ ఉత్తములుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర గణనీయమైందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రాష్ట ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన దామెర శ్రీనివాస్, సాలేహాబేగం, మేడిపల్లి శ్రీనివాస్, కె.హరికృష్ణ, ఆర్.హన్మంతు, మన్నూరి నాగన్న, సాబాది వెంకట్ రెడ్డి, తండు సత్యనారాయణగౌడ్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఎస్‌కె నాగుల్‌మీరా, ఏలేటి నారాయణరెడ్డి, బందు కృష్ణయ్య, జిలకర చంద్రమౌళి, తొట్ల ప్రభాకర్, తీగల గిరిధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

తుంగతుర్తి : సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని దాయం రాజిరెడ్డి చారిట్రబుల్ ట్రస్ట్ చైర్మన్ ఝూన్సీరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వెంపటి ప్రాథమిక పాఠశాల నుంచి రాష్ట్ర, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వెంకట్రామనర్సమ్మ, మల్లేపాక రవీందర్‌లను శాలువాలు, పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ బోయిని లింగయ్య, ఉపసర్పంచ్ వెంకన్న, ఎస్ఎంసీ చైర్మన్ అంబేడ్కర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం ప్రాథమిక పాఠశాల హెచ్ఎం సాటిక సుధాకర్, ఉపాధ్యాయుడు చొల్లేటి వెంకటేశ్వర్లు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందారు. దీంతో వారిని శుక్రవారం స్థానిక పాఠశాలలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం కె.తబిత, ఉపాధ్యాయులు యోగాచార్య, డాక్టర్ పగిళ్ల సైదులు, ఆర్.సుగుణ, జి.ఇందిర, జి.మంజుల, వై.మధుసూదన్‌రావు, గ్రామస్తులు దాసరి సోమయ్య, శిగ నసీర్‌గౌడ్, నిమ్మల నాగరాజు, మల్లేష్, శంకర్ పాల్గొన్నారు.

ఓనం పండుగ కేరళ సంప్రదాయాలకు ప్రతీక

సూర్యాపేట రూరల్ : ఓనం పండుగ కేరళ సంప్రదాయాలకు ప్రతీక అని చందన నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జి.సరితారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక నర్సింగ్ కళాశాలలో కేరళ విద్యార్థులు ఓనం ఫెస్టును నిర్వహించారు. ఈ ఉత్సవాలకు చందన విద్యా సంస్థల పాలనాధికారి గుండా రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గతంలో కేరళను పరిపాలించిన మహాబలి రాజు సుపరిపాలనను మెచ్చి ఆయనకు గుర్తుగా ప్రతి ఏటా ఓనం పండుగ నిర్వహించి ఉత్సవాలు జరుపుకోవడం ఆనవాయితీ అని తెలిపారు. ఈ సందర్భంగా కేరళ నర్సింగ్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ పండుగ సందర్భంగా వారు ఆచరించే సంప్రదాయాలను వివరించారు. అనంతరం నర్సింగ్ కేరళ విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన ఓనం సంప్రదాయ నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించారు. కార్యక్రమంలో ఫిజియోథెరపి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ సుబ్బారావు, కళాశాల నర్సింగ్ అధ్యాపకులు మమత, సుజాత, వినీత, బోధనేతర సిబ్బంది వెంకన్న, సకినాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యం



జిల్లా నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న పల్లె దవాఖానాల వైద్యులు

అర్వపల్లి : విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని జాజిరెడ్డిగూడెం జెడ్పీటీసీ, పల్లె దవాఖానాల వైద్యుల సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు దావుల వీరప్రసాద్‌యాదవ్ అన్నారు. అర్వపల్లిలో శుక్రవారం నిర్వహించిన పల్లె దవాఖానాల వైద్యుల జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. పల్లె దవాఖానాల వైద్యాధికారుల సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడిగా జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, అధ్యక్షుడిగా డాక్టర్ బంక వీరేంద్రనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ చినపాక మణిరత్నం, జిల్లా ఉపాధ్యక్షుడిగా కుంభం విజయ్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో వైద్యాధికారులు హర్ష, మణికంఠ, నగేష్, సందేష్, సుశాంక్, మౌనిక, వస్రిత, వాణి, పరమయ్యనాయక్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

మత్స్య సహకార సంఘం డైరెక్టర్ల ఎన్నిక

నాగారం : మండలంలోని ఈటూరు గ్రామంలో గల పెద్దచెరువు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ల ఎన్నికను శుక్రవారం ఎన్నికల అధికారి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో బ్యాలెట్ పద్ధతిన నిర్వహించారు. ఈ ఎన్నికకు ఆగస్టు 31న 32మంది నామినేషన్లు వేయగా 23మంది బరిలో నిలిచారు. 23మందితో బ్యాలెట్ పద్ధతిన పోలీసు బందోబస్తు నడమ ఎన్నికలు నిర్వహించారు. వారిలో 9మంది డైరెక్టర్లుగా ఎన్నికయ్యారు. ఎన్నికైన వారికి ఎన్నికల అధికారి నియామకపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ప్రిసైడింగ్ అధికారి నాగేశ్వరరావు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారి రామచంద్రయ్య, ఎన్నికల సిబ్బంది అంజయ్య, శ్రీకాంత్ పాల్గొన్నారు.

వానరానికి అంత్యక్రియలు

అర్వపల్లి : మండలంలోని తిమ్మాపురం గ్రామంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వానరానికి అంత్యక్రియలు నిర్వహించారు. శుక్రవారం ఓ వానరం ఒక్కసారిగా రోడ్డుపైకి రావడంతో వాహనం ఢీకొని మృతి చెందింది. దీంతో గ్రామ యువకులు వానరానికి అంత్యక్రియలు నిర్వహించారు. కార్యక్రమంలో యువకులు సాయి, సంతోష్, నరేష్ ఉన్నారు.

టీజీవీపీ నియోజకవర్గ అధ్యక్షుడిగా మోహన్

సూర్యాపేటటౌన్ : పట్టణంలో తెలంగాణ విద్యార్థి పరిషత్ (టీజీవీపీ) నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం కార్యవర్గాన్ని నియమించారు. నియోజకవర్గ అధ్యక్షుడిగా గుగులోతు మోహన్‌ను నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి రత్నావత్ వంశీ నియామకపు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ.. విద్యారంగ సమస్యలపై ఎప్పటికప్పుడు కృషి చేస్తానన్నారు.

వర్ధంతి సభను జయప్రదం చేయాలి

తుంగతుర్తి : నాగారం మండలంలోని పసునూర్‌లో ఈనెల11న నిర్వహించే దుబ్బాక సంజీవరెడ్డి 25వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన వెంట వేర్పుల లక్ష్మయ్య, దొంతమల్ల రాములు, కర్ణాకర్, ఉమా, వెంకటేష్ ఉన్నారు.